
# జనవాహిణి




ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :82 శుక్రవారం 19 , జనవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


## పార్లమెంట్ సమరానికి
# బీజేపీ సన్నద్ధం

తెలంగాణలో పది పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంటామని ప్రకటించిన బీజేపీ ఉత్తర తెలంగాణ జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించింది. గత ఎన్నికల్లో గెలుపొందిన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్ స్థానాలను నిలుపుకోవడంతోపాటు మెజార్టీ స్థానాల కైవసమే లక్ష్యంగా పెట్టుకొని ఆ పార్టీ ముందుకు సాగుతున్నది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్‌లో బీజేపీ విజయకేతనాన్ని ఎగరవేయడం కోసం అవసరమైన వ్యూహరచన, నేతల్లో స్ఫూర్తిని నింపేందుకు ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 28న ఇక్కడకు రానున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌ల నుంచి ఒక్కో బూత్‌కు 20 మంది చొప్పున సుమారు 40 వేల మంది కార్యకర్తలు, నాయకులతో అమిత్‌షా సమావేశం కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడానికి అనుసరించవలసిన ప్రచార వ్యూహాన్ని, ప్రజల సానుకూలతను ఓట్లుగా మలుచుకొనడానికి అవసరమైన కార్యాచరణను ఆయన కార్యకర్తల ముందుంచి అవగాహన కల్పిస్తారని సమాచారం.

వివరాలు 2లో..

## బీజేపీ ఆదేశాలతోనే అదానీ రేవంత్ కలిసి పనిచేస్తున్నారు



బీజేపీ ఆదేశాలతోనే అదానీ రేవంత్ కలిసి పనిచేస్తున్నారు : కేటీఆర్ %ఖు=% ఎ కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లాశాఖల అధ్యక్షులు హాజరయ్యారు.

వివరాలు 2లో..

## గూగుల్‌లో కొలువుల కోత :
### లేఆఫ్స్ బాంబు పేల్చిన సుందర్ పిచాయ్

వివరాలు 2లో..




### రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినా..
## కాంగ్రెస్ వేవ్ వల్ల ఓడిపోయం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేసినా కాంగ్రెస్ వేవ్ వల్ల ఓడిపోయామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాన్ని బీఆర్‌ఎస్ గెలిచిందని తెలిపారు. తెలంగాణ రావడానికి మహబూబ్‌నగర్ కీలక పాత్ర పోషించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలకు మోసపోయి ప్రజలు ఓట్లు వేశారన్నారు. సోషల్ మీడియా అసత్య ప్రచారం కాంగ్రెస్ గెలవడానికి ఉపయోగపడిందని చెప్పారు.

వివరాలు 2లో..



## పడవ బోల్తా ఘటనలో 16కు చేరిన మృతుల సంఖ్య..
### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.. ఆర్థిక సాయం ప్రకటన



గుజరాత్: గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టీచర్లు, విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ పడవ ప్రమాదవశాత్తు మునిగిపోయింది. గురువారం జరిగిన ఈ ఘటనలో 16 మంది మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడోదరకు( ) చెందిన ఓ ప్రైవేటు స్కూలు టీచర్ల బృందం విద్యార్థులతో కలిసి హరణి సరస్సు వద్దకు వచ్చారు. బోటు ఎక్కి సరస్సుల్లో విహరిస్తుండగా అది అకస్మాత్తుగా మునిగిపోయింది

వివరాలు 2లో..

### అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిపిస్తే
## రాష్ట్రానికి అదనపు నిధులు

- మోదీ ప్రభుత్వ విజయాలు, అందించిన నిధులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కరీంనగర్‌లో ఈ నెల 28న అమిత్‌షా సమ్మేళనానికి తరలిరావాలి
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

వివరాలు 2లో..



## బీజేపీ ఆదేశాలతోనే అదానీ రేవంత్ కలిసి పనిచేస్తున్నారు : కేటీఆర్




కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లాశాఖల అధ్యక్షులు హాజరయ్యారు.

%ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మొన్నటి వరకు ప్రధాని, అదానీ ఒకటే అని రేవంత్‌రెడ్డి మాట్లాడారని, ఇవాళ దావోస్ సాక్షిగా అదానీతో అలయ్ బలయ్ చేసుకున్నారన్నారు. బీజేపీ ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రెడ్డి కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని, కాంగ్రెస్ 420 హామీలను ప్రజలకు ఎప్పుడూ గుర్తు చేయాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించిందన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించామన్నారు.

## గూగుల్‌లో కొలువుల కోత : లేఆఫ్స్ బాంబు పేల్చిన సుందర్ పిచాయ్

గత ఏడాది టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఆఫ్స్‌కు తెగబడగా, కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతోంది. గూగుల్ ఇప్పటికే లేఆఫ్స్ ప్రకటించగా ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుందని ఏకంగా సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్ బాంబు పేల్చారు. ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో జాబ్ ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే సంకేతాలు పంపారు.

మరోవైపు కంపెనీలు పనిభారాలను తగ్గించుకునేందుకు ఏఐ సాఫ్ట్‌వేర్, ఆటోమేషన్ వైపు మళ్లుతున్న క్రమంలో కొలువుల కోతపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఏడాది ఉద్యోగుల కుదింపు తరహాలో ఈసారి తొలగింపులు ఉండవని, ప్రతి టీమ్‌లోనూ లేఆఫ్స్ ప్రభావం ఉండదని ఉద్యోగులకు పంపిన మెమోలో పిచాయ్ స్పష్టం చేశారు.ఈ ఏడాది ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్ధేశించుకున్నామని, అందుకు అనుగుణంగా ఆయా రంగాల్లో పెట్టుబడులు పెడతామని పేర్కొనారు. కాగా వాయిస్ అసిస్టెంట్ యూనిట్స్, పిక్సెల్, నెస్ట్, ఫిట్‌బిట్, యాడ్ సేల్స్ టీంకు సంబంధించిన హార్డ్‌వేర్ టీంకు చెందిన పలువురు ఉద్యోగులను తొలగించనున్నట్టు గతవారం గూగుల్ ప్రకటించిన విషయం తెలిసిందే. అగ్‌మెంటెడ్ రియాలిటీ విభాగంలోనూ ఉద్యోగులపై వేటు వేయనున్నట్టు టెక్ దిగ్గజం వెల్లడించింది.

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినా.. కాంగ్రెస్ వేవ్ వల్ల ఓడిపోయం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేసినా కాంగ్రెస్ వేవ్ వల్ల ఓడిపోయామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ గెలిచిందని తెలిపారు. తెలంగాణ రావడానికి మహబూబ్‌నగర్ కీలక పాత్ర పోషించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలకు మోసపోయి ప్రజలు ఓట్లు వేశారన్నారు. సోషల్ మీడియా అసత్య ప్రచారం కాంగ్రెస్ గెలవడానికి ఉపయోగపడిందని చెప్పారు.%మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన కళ్యాణలక్ష్మీ తప్ప.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలతో మొదలైన కష్టాలు...రైతు బంధు బంద్ వరకు వచ్చిందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లోపు అందరికీ రేషన్ కార్డులు ఇస్తారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తారా...లేదా...? పింఛన్ 4,000 రూపాయలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. డిసెంబర్ 9వ తేదీ లోపు అన్ని పథకాలు అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారని... ఇంతవరకు గ్యారెంటీలపై స్పష్టత లేదన్నారు. వంద రోజుల తర్వాత ప్రభుత్వ హామీలపై పోరాటం చేస్తామని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడం... తెలంగాణలో విజయానికి ఉపయోగపడిందని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో లోక్‌సభ అభ్యర్థిగా పార్టీ ఎవరిని ప్రకటించినా కలిసి కట్టుగా పని చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.

# పార్లమెంట్ సమరానికి బీజేపీ సన్నద్ధం

తెలంగాణలో పది పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంటామని ప్రకటించిన బీజేపీ ఉత్తర తెలంగాణ జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించింది. గత ఎన్నికల్లో గెలుపొందిన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్ స్థానాలను నిలుపుకోవడంతోపాటు మెజార్టీ స్థానాల కైవసమే లక్ష్యంగా పెట్టుకొని ఆ పార్టీ ముందుకు సాగుతున్నది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్‌లో బీజేపీ విజయకేతనాన్ని ఎగరవేయడం కోసం అవసరమైన వ్యూహరచన, నేతల్లో స్ఫూర్తిని నింపేందుకు ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 28న ఇక్కడకు రానున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌ల నుంచి ఒక్కో బూత్‌కు 20 మంది చొప్పున సుమారు 40 వేల మంది కార్యకర్తలు, నాయకులతో అమిత్‌షా సమావేశం కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడానికి అనుసరించవలసిన ప్రచార వ్యూహాన్ని, ప్రజల సానుకూలతను ఓట్లుగా మలుచుకొనడానికి అవసరమైన కార్యాచరణను ఆయన కార్యకర్తల ముందుంచి అవగాహన కల్పిస్తారని సమాచారం.

### గత ఎన్నికల్లో 90 వేల మెజారిటీ

గత పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌కుమార్ 90వేల మెజారిటీతో విజయం సాధించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి లక్షా రెండు వేల ఓట్లు మాత్రమే రాగా, పార్లమెంట్ ఎన్నికల నాటికి 4.98 లక్షలకు పైగా ఓట్లు సాధించి బీజేపీ గెలుపొందింది. అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల ఆలోచనా సరళి భిన్నంగా ఉంటున్నదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి సానుకూలంగా స్పందించడంతోనే ఆ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చి గెలుపొందారని చెబుతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా బీజేపీకి అనుకూలంగానే ఓట్లు వేస్తారని, తిరిగి కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని నిలబెట్టుకోవడం పెద్ద కష్టమేమి కాదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాలలో బీజేపీకి 2,50,279 ఓట్లు పోలయ్యాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ ఓట్లు ఒకటిన్నర రెట్లు అధికం. ఈసారి గతం కంటే ఎక్కువ మెజార్టీతో గెలుస్తామన్న ధీమా ఆ పార్టీ కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నది. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్‌కు 5,17,596 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 5,12,347 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 2,50,279 ఓట్లు పోలయ్యాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ 4,98,276 ఓట్లు సాధించి 90వేల ఓట్ల మెజార్టీతో ఎంపీగా గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు 4,08,768 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 1,79,258 ఓట్లు పోలయ్యాయి. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి ఓట్లు పెరిగి ముక్కోణపు పోటీ హోరాహోరీగా సాగినా బీజేపీకి విజయావకాశాలుంటాయని, ఇప్పటికే ఆ పార్టీకి అనుకూలంగా సానుకూల వాతావరణం కనిపిస్తున్నదని రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.

# పడవ బోల్తా ఘటనలో 16కు చేరిన మృతుల సంఖ్య..

### - ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.. ఆర్థిక సాయం ప్రకటన

గుజరాత్: గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టీచర్లు, విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ పడవ ప్రమాదవశాత్తు మునిగిపోయింది. గురువారం జరిగిన ఈ ఘటనలో 16 మంది మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడోదరకు(%ఝుసశీఝుతీఝు%) చెందిన ఓ ప్రైవేటు స్కూలు టీచర్ల బృందం విద్యార్థులతో కలిసి హరణి సరస్సు వద్దకు వచ్చారు. బోటు ఎక్కి సరస్సుల్లో విహరిస్తుండగా అది అకస్మాత్తుగా మునిగిపోయింది(%దీశ్ఝ్ ఝుజూంఱఓవ%). ఈ ఘటనలో 16 మంది అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు గల్లంతయ్యారు. మృతుల్లో 14 మంది విద్యార్థులు ఇద్దరు టీచర్లు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సాయంతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. బోటులో 27 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

పరిహారం ప్రకటించిన కేంద్రం..

వడోదరలో జరిగిన పడవ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50 వేలు తక్షణ సాయంగా మంజూరు చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ప్రధాని అధికారులను ఆదేశించారు.

# అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిపిస్తే రాష్ట్రానికి అదనపు నిధులు

సిరిసిల్ల రూరల్, జనవరి 18: జరగబోయో పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే తెలంగాణకు కేంద్రం నుంచి అదనపు నిధులు తీసుకొస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి బండి సంజయ్ హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేసిన విజయాలతోపాటు అందించిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కరీంనగర్‌లో ఈనెల 28న జరిగే సమ్మేళనానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వస్తున్నారని సభను విజయవంతం చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని క్రియశీల కార్యకర్తలతో నిర్వహించే ఈ సమ్మేళనంలో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలోని 20 మంది కార్యకర్తల చొప్పున పార్లమెంట్ పరిధిలో దాదాపు 40వేల మంది కార్యకర్తలు హాజరవుతారన్నారు. రాబోయో పార్లమెంట్ ఎన్నికలను పార్టీ నేతలకు సమాయాత్తం చేయడమే లక్ష్యంగా సమావేశాలను నిర్వహిస్తామన్నారు.న రాబోయే ఎన్నికల్లో తమకు అప్పగించిన గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలను సమన్వయం చేయడంతోపాటు అత్యధిక ఓట్లు సా?ధించి గెలుపే లక్ష్యంగా చేసుకోని పనిచేయాలని కోరారు. కార్యకర్తల జోష్ చుశాక ఎంపీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ సర్కార్ అనే విషయం అందరికి తెలుసన్నారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి అత్యధిక ఎంపీలు గెలిస్తే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలుపొందిన తరువాత నియోజవర్గ అభివృద్ధి



కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 10వేల కోట్ల నిధులను తీసుకొచ్చానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తివివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామగ్రామాన ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోమ్మ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమరెడ్డి, రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య, క్రిష్ణారెడ్డి, చెన్నమనేని వికాస్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయిన్‌పల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో నార్కోటిక్ బ్యూరో సోదాలు

హైదరాబాద్: రాజేంద్రనగర్‌లో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు సోదాలు చేశారు. ఫెంటనాయిల్ అనే నిషేధిత డ్రగ్స్‌ను ఓ వైద్యుడు అమ్ముతున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో రంగంలోకి దిగి తనిఖీలు చేశారు. సమీర్ హాస్పిటల్‌లో అనస్థీసియా వైద్యుడుగా ముస్తఫా పనిచేస్తున్నారు. ఈ డ్రగ్ హెరాయిన్ కంటే 50 రెట్లు.. మార్ఫిన్‌కు 100 రెట్లు ఎక్కువ ప్రమాదమని అధికారులు హెచ్చరించారు. ఈ పోర్టర్ యాప్ ద్వారా ఇతరులకు డాక్టర్ దంపతులు సప్లై చేస్తున్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఒక్కో బాక్స్ ఇంజెక్షన్లను 17500 రూపాయలకు వైద్య దంపతులు అమ్ముతున్నారు. నెల రోజుల పాటు వైద్యుడిపై నార్కోటిక్ అధికారులు నిఘా పెట్టారు. కొద్ది రోజుల క్రితం వైద్యుడు ముస్తఫా కువైట్ పారిపోయాడని... అతని భార్య నజీబ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించినట్లు పోలీసులు తెలిపారు. ముస్తఫా ఇంట్లో సోదాలు చేసి 57 ఇంజెక్షన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి 6 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇంజక్షన్‌కు బానిస అయినా వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# దేవతల గుట్టను కాపాడాలంటూ తాసిల్దార్ కువినతి పత్రం అందజేత

- బిజెపి నాయకులు వివిధ ఆలయ కమిటీ మెంబర్లు



పటాన్చెరు జనవరి 18 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీ జిన్నారం మండల పరిధిలోనిబొల్లారం మున్సిపల్ పరిధిలోని దేవతల గుట్టను కాపాడాలంటూ జిన్నారం తహసీల్దార్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఆ వినతి పత్రంలో మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 278లోని స్థలాన్ని కొన్ని సంవత్సరాలనుండి దేవతల గుట్టగా పరిగనిస్తారు. అయితే ఈ మధ్యకాలంలో ఆ స్థలంలో కొంతమంది చర్చ్ నిర్మాణం చేపడుతున్నారు. అయితే ఈ విషయంపై స్థానికుల పిర్యాదు మేరకు హుడా అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేత జరిపారు. కూల్చివేత జరిపిన కొన్ని గంటల్లో ఆ స్థలంలో సిలువ ఏర్పాటు చేసి మళ్ళీ కబ్జాకి పాల్పడ్డారని అందులో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ దేవతల గుట్ట అని పిలువబడే స్థలంలో హిందూ దేవాలయలు నిర్మాణం చేపట్టాలి కానీ కొందరు అన్య మతస్తులు చర్చ్ లు నిర్మాణం చేపడుతున్నారు. అయితే అధికారులు వెంటనే స్పందించి దేవుళ్ళ గుట్టపై దేవాలయాలకు అనుమతులు ఇవ్వాలని కానీ వేరే మతస్తులు ఎలాంటి నిర్మాణలు జరుపకుండా చూడాలని అయన అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకులు దేవుళ్ళ గుట్టను కాపాడాల్సింది వదిలేసి చర్చ్ నిర్మాణానికి సహకరిస్తున్నారని, కొందరు వ్యక్తులు మా నాయకుడు టీ. రవీందర్ రెడ్డి మతకలహాలు సృష్టిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది సమంజసం కాదని అన్నారు. ఈ విషయాన్ని అడ్డం పెట్టుకొని పోలీసులు కేసులు నమోదు చెయ్యాలని చూస్తున్నారని ఇప్పటికే పిలిచి బైండొవరు చేయడం ఎంత వరకు సమాజసం అని అయన ప్రేశ్నించారు. ఇదే విషయంపై డిఎస్పి ని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేసామని ఆయనకు పూర్తి వివరాలు తెలియచేశామని ప్రతాప్ రెడ్డి అన్నారు. అనంతరం టీ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కూల్చివేత జరిపిన అక్రమా నిర్మాణానికి నాకు ఎలాంటి సంబంధం లేదని, కొందరు వ్యక్తులు చర్చ్ నిర్మాణం చేపడుతుంటే డబ్బులు డిమాండ్ చేసానని చేస్తున్న ప్రచారం సరైనది కాదని, నేను భగవద్గీత పైన ప్రమాణం చేసి చెపుతున్న నేను ఎవరిని డబ్బులు డిమాండ్ చేయలేదు ఒకవేళ ఉంటే నిరూపించాలని డిమాండ్ చేసారు. అలాగే నాపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని అయన హెచ్చరించారు. అలాగే దేవుళ్ళ గుట్టపై హిందూ దేవాలయాలే నిర్మాణాలు చేపట్టాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, రాజిరెడ్డి,రోహిత్ సింగ్, దోమడుగు రమేష్ వివిధ ఆలయాల కమిటీ సభ్యులు వెంకటయ్య, గోపి, ఎల్లప్ప, వెంకట్, వడ్ల ఆనంద్ చారి శ్రీనివాస్ యాదవ్ సతీష్ రెడ్డి, గణేష్, అంజి, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## హుస్నాబాద్ శాఖ ఏ. బి. వి. పి ఆధ్వర్యంలో

# యువజన క్రీడోత్సవాలు





(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్) హుస్నాబాద్ లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏ .బి .వి. పి) )హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిల సందర్భంగా యువజన క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మొదటి రోజు వాలీబాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి మాట్లాడుతూ స్వామి వివేకానంద అతి చిన్న వయసులోనే ప్రపంచ దేశాలలో మన దేశ ఖ్యాతిని సంప్రదాయాలను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని యువతకు స్ఫూర్తిగా మార్గదర్శకుడిగా నిలిచిన మహానుభావుడు స్వామి వివేకానంద అని పనిలో ఉద్యమించండి మీరు పట్టలేనంత అద్భుత శక్తి మిమ్మల్ని ఆవహించడాన్ని మీరే గమనిస్తారు ఇతరుల కోసం చేసిన ప్రతి చిన్న పని మీలోని అంతర్గత శక్తిని జాగృతం చేస్తుందని స్వామి వివేకానంద అన్నారని గుర్తు చేస్తూ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య మరియు



నగర కార్యదర్శి కంసాని రాకేష్ నగర ఉపాధ్యక్షులు చరణ్ , నగర సంయుక్త కార్యదర్శులు రాజు, సందీప్ మరియు డిగ్రీ కళాశాల కార్యదర్శి రాహుల్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా రైతాంగం ఎదుర్కుంటున్న సమస్యల పై మహాధర్నా కార్యక్రమం

నంద్యాల ప్రతినిధి. జనవరి 18. జనవాహిణి న్యూస్. నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా రైతాంగం ఎదురు కుంటున్న సమస్యల పై మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం నకు ముఖ్యఅతిధులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర రథసారధి చిగురుపాటి కుమారస్వామి, నంద్యాల బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి అభిరుచి మధు, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తాడి.రామక్రిష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మన నంద్యాల జిల్లా రైతు సమస్యల పై కుమారస్వామి మాట్లాడుతూ నంద్యాల కి వ్యవసాయ రంగం దేశంలోనే మన నంద్యాల నుండి కర్నూలు సోనామసూరి, నంద్యాల సోనామసూరి వడ్ల కు పెట్టింది పేరు అని ఇక్కడ నుండి రాష్ట్రము లోనే కాకుండా పక్క రాష్ట్రము వాళ్లు కూడా రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంటారు. నంద్యాల పరిసర ప్రాంతం సీడ్ హబ్ గా రాష్ట్రానికే తలమానికం గా ఉంది. అలాగే ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే ప్రతి పథకం కు పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకం గా చెప్పుకొంటున్నారు. అలాగే రైతులకు సాగు మరియు త్రాగు నీటి ప్రాజెక్టు ల విషయం లో అలగనూరు జలాశయం డామేజ్ అయివుంటే కనీసం మరమ్మత్తులు చేయక పోవడం ఈ ప్రభుత్వంనకు రైతులపై, ప్రజలపై ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లం అయిందని అర్థం అవుతుందిఅని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్టేట్ జనరల్ సెక్రటరీ సురేంద్ర రెడ్డి, మైక్రో ఇరిగేషన్ స్టేట్ సెల్ సభ్యులు భూమా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు తూము శివా రెడ్డి, కిసాన్ మోర్చా





నాయకులు రామక్రిష్ణ, నాగమద్ది లేటి, ధనుంజయ రెడ్డి, శివరామి రెడ్డి, రామచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు బత్తిని స్వాతి, మధుర, మండ్ల గంగాధర్, గురు బ్రహ్మం, మధు గోపాల్, రామమనోహర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్, మద్దిలేటి స్వామి, ఆంజనేయులు, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, స్వామి గుప్త, నరసప్ప,గుర్రప్ప,ఉపేంద్రనాథ్ రెడ్డి,బాల ముని,తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు జనవరి 18 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)- బీసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అమీన్పూర్. రామచంద్రపురం. పటాన్చెరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది..


# నిబంధనలకు విరుద్ధంగా స్టాంపు పేపర్లు అమ్మకాలు?




సిద్దిపేట:హుస్నాబాద్ తౌటు దిలీప్ రిపోర్టర్ ) నిబంధనలకు విరుద్ధంగా స్టాంపు పేపర్లు అమ్మకాలు? హుస్నాబాద్ పట్టణంలో సుమారు పదిమంది స్టాంప్ వెండర్లు 20 రూపాయలు,50, 100 రూపాయలు, రెండు, ఐదు రూపాయల,10 రూపాయల టికెట్లు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. స్టాంప్ పేపర్లను 30 రూపాయల అధిక ధరలతో ఇష్ట రాజ్యాంగ వసూలు చేస్తున్నారు. ఇట్టి విషయమై 10 రోజుల క్రితం సబ్ రిజిస్టార్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కానీ ఇప్పటికీ అధిక ధరలకే అమ్ముతున్నారు. స్టాంప్ పేపర్ల కొనుగోలుదారులు వివిధ మండలాల నుండి ఇక్కడికి రావడం జరుగుతుంది. విధి లేక చెప్పిన ధర చెల్లిస్తున్నారు.వెంటనే ఇట్టి విషయమై విచారణ జరిపి స్టాంప్ వెండర్లపై తగు చర్య తీసుకోవాలని బి ఎస్ పి నాయకులు ఎలగందుల శంకర్,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ , పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఎస్పీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు వేల్పుల రాజు,శరత్ తదితరులు పాల్గొన్నారు

# అయోధ్యలో వెలిగించే రామజ్యోతిని ఎస్బీఐ కాలనీ రామాలయంలో కూడా వెలిగిస్తున్నాం...

- ఆలయ చైర్మన్ మల్లుగాళ్ళ సుబ్బరాయుడు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 18. జనవాహిణి న్యూస్.

అయోధ్యలో వెలిగించే రామజ్యోతిని ఎస్బీఐ కాలనీ రామాలయంలో కూడా వెలిగిస్తున్నామని ఆలయ చైర్మన్ మల్లుగాళ్ళ సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన ఆలయంలో స్వామివారికి విశిష్ట పూజలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సాయంత్రం భక్తుల మధ్య రామజ్యోతి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అయోధ్యలోని రామాలయంలో ఏ విధంగా కార్యక్రమం ఉంటుందో, అదే విధంగా రామాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తాదులందరూ విచ్చేసి దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అయోధ్య కరసేవకులకు గౌరవ సత్కారం





**నంద్యాల ప్రతినిధి. జనవరి 18. జనవాహిణి న్యూస్.** శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో నందికొట్కూరు మండల కేంద్రంలోని అల్వాల సత్రం లో నాలుగు మండలాల నుండి రామభక్తులు పాల్గొని ప్రతి హిందూ ఇంటికి అయోధ్య నుండి వచ్చిన అక్షిత ఆహ్వానములను పూర్తి అయిన సందర్భంగా 22వ తేదీన ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా అయోధ్యలో జరిగే శ్రీ రామ జన్మభూమి బాల రాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చూస్తూ ప్రతి ఇంటి వద్ద 5 రామ జ్యోతులు వెలిగించాలని గ్రామస్తులందరూ ఆనందోత్సవాల మధ్యన పండుగ వేడుక జరుపుకోవాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్టు పెద్దలు రాంప్రసాద్,బాలయ్య,కమ్మయ్య పిలుపునిచ్చారు. తదనంతరం అయోధ్య కరసేవకులకు శాలువా కప్పి సన్మానం చేశారు. వారి అనుభవాలు కూడా తెలియజేశారు, తదనంతరం 500 సంవత్సరాల ఘట్టాలను గురించి జాగృతి వారపత్రిక ప్రత్యేక సంచిక జగదానంద కారక పుస్తకమును కర్ర సేవకుల చేతుల మీదుగ పుస్తక ఆ పరిష్కరణ చేశారు. కార్యక్రమానికి బజరంగ్దళ్ ఖండా ప్రముక్ నవీన్, అశోక్,కళ్యాణ్, పుల్లయ్య,అతిధులుగా సత్యనారాయణ రెడ్డి,శ్రీధర్ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం నాయకులు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18. జనవాహిణి న్యూస్.**

జిల్లా కేంద్రం లోని మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నివాసం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎన్టీఆర్ కాంప్లెక్స్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందం రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ వలన తెలుగు గంగా రైతులకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది, దీనికి ముఖ్యకారణం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అలాగే తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని చెప్పిన గొప్ప నాయకుడు తారక రామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల లీడర్లు, టీడీపీ కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.





# అసైన్డ్ లావణ పట్టా భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించిన రెవెన్యూ అధికారులు



**పటాన్చెరు జనవరి 18 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

బీ గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 261వ్యవసాయం కోసం కేటాయించిన భూముల్లో నిర్మాణం ఎలా చేపడతారని సంబంధిత రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులకు కేటాయించిన భూముల్లో వ్యవసాయం కాకుండా నిర్మాణాలు లేదా ఇతర పనులు కొనసాగిస్తే పట్టాలు తొలగించబడతాయని తాసిల్దార్ గంగాభవాని హెచ్చరించి నిర్మించిన రూములను సిబ్బంది జెసిబి సాయంతో కూల్చివేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సంగీత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# సర్పంచులను సన్మానించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజూరాబాద్ టౌన్, కరీంనగర్ జనవరి 18బీజన వాహిని న్యూస్ ప్రతినిధి** హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని సిటీ సెంట్రల్ ఫ%శీ%క్షన్ హాల్ లో హుజూరాబాద్ మండలం లోని సర్పంచులను పాడి కౌశిక్ రెడ్డి సన్మానించారు...తెలంగాణ రాష్టం లోని సర్పంచుల పదవీకాలం ఈ జనవరి తో ముగుస్తునందున హుజూరాబాద్ మండలం లోని సర్పంచ్ లు చేసిన అభివృద్ధి కి ,ప్రజలతో ఈ 5 స%శీ%,, కలిసి ,ప్రజల కష్టాలను తిరుస్తు వారికి తోడుగా ఉన్నందుకు వారిని అభినందిస్తు సర్పంచులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాలువ కప్పి,షీల్డ్ ,భాహుకరించి సన్మానించారు..అందులో బాగంగా నా గెలుపు కోసం మిరు చేసిన కృషి కి మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను... వచ్చే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ,మున్సిపల్,ఎన్నికలకు మీ కోసం నేను కూడా కష్టపడి మన పార్టీ కార్యకర్తలను గెలుపించుకుంటా అని కౌశిక్ రెడ్డి అన్నారు..అలాగే నేను కూడా నా ఊపిరి ఉన్నంతవరకి బిఆర్ఎస్ పార్టీలో,కేసీఆర్ తోనే ఉంటా వేరే పార్టీ లో కి వెళ్ళే ఆలోచన కూడా నాకు లేదు అని ఈ సందర్బంగా తెలియజేసారు..రాబోయే రోజులు మనవే అని ఆయన గుర్తు చేసారు,పార్టీ కార్యకర్తలు ,నాయకులు,మీరు ప్రజలలోనే ఉండండి,ప్రజల కోసం కష్ట పడ్డండి అని కార్యకర్తలను ఉద్దేచించి మట్లాడారు...ఈ కార్యక్రమములో పలు వార్త ప్రతికల క్యాలెండర్లను,అవిష్కరించారు,ఈ కార్యక్రమము లో హుజూరాబాద్ మండలం లోని బిఆర్ఎస్ సర్పంచ్ లు, మున్సిపల్ చైర్మన్ గంధే రాధిక శ్రీనివాస్, జెడ్ పి చైర్మన్ విజయ,పార్టీ నాయకులు , కార్యకర్తలు ,పాల్గొన్నారు.......

## శ్రీరాములోరి అక్షింతల వితరణ




**ముధోల్:18జనవరి జన వాహిని న్యూస్ ప్రతినిధి** మండలంలోని ఎడ్ బిడ్ గ్రా మంలో గురువారం గడపగడ పకు అయోధ్య శ్రీరాములోరి అక్షంతలు కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా స ర్పంచ్ స్వర్ణలత దత్తాత్రి మా ట్లాడుతూ.. ఈ నెల 22 వతే దీన అయోధ్యలో జరిగే శ్రీ రామ విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో పండుగలా నిర్వ హించాలని కోరారు.మహిళలు హార తిలతో స్వాగతం పలికి అక్షిం తలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ నిమ్మ పోతన్న,నాయకులు భూమ న్న,సాయి రెడ్డి,భూమే ష్, ఉద య్ కుమార్ ,భోజ న్న,గంగాధ ర్,సాయినాథ్, సుధాకర్,రాజు, తదితరులు పాల్గొన్నారు

## మందిర్ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో ఎండల లక్ష్మీనారాయణ.



**జనవరి 18 జన వాహిని న్యూస్ ప్రతినిధి** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన మందిర్ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో బీర్కూరు మండలం తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానంలో. గురువారం రోజున. దేవాలయంలో పరిశుభ్రత కార్యక్రమంలో. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాన్సువాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ పాల్గొని ఆలయ పరిసరాలను నాయకులు కార్యకర్తలు కలిసి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో. బీర్కూర్ మండల నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేల్ల సాయికిరణ్. జిల్లా అధికార ప్రతినిధి హనుమాన్లు యాదవ్. అసెంబ్లీ కో కన్వీనర్ భూపాల్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు. వివిధ మండలాల అధ్యక్షుడు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేశారని తండావాసులు ఆర్డీవోకు ఫిర్యాదు.





**జనవరి 18 జన వాహిని న్యూస్ ప్రతినిధి** బాన్సువాడ మండలం కోయగుట్ట తండా సమీపంలోని. తాడుకోల్. శివారులో గల స్మశాన వాటిక స్థలాన్ని పలువురు కబ్జా చేశారని. కొయ్యగుట్ట తండావాసులు గురువారం రోజున ఆర్డీవో భుజంగారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ. సుమారుగా 5 ఎకరాల వరకు ఈ స్థలం ఉంటుందని. గిరిజన నిరుపేదలలో ఎవరైనా చనిపోతే. ఇక్కడ ఖననం చేయడం జరుగుతుందని తెలిపారు. కోయగుట్ట తండావాసుల కోసం కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని వెంటనే మాకు చూపించాలని కోరారు. లేకుంటే కాలినడకన తండావాసులమంతా కలిసి కలెక్టరేట్ కు వెళ్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని. అవసరమైతే మానవ హక్కుల సంఘం కు వెళ్లేందుకు కూడా వెనకడబమన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరికలు.



**జనవరి 18 జన వాహిని న్యూస్ ప్రతినిధి**

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఉమ్మడి జిల్లాల రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు. సమీక్షంలో గురువారం రోజున. చందూరు మండల టిఆర్ఎస్ నాయకులు. మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి రామ్ రెడ్డి. గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు కొత్తోళ్ల అశోక్ రెడ్డి. మాజీ సింగిల్ విండో సభ్యుడు కనగల కిషోర్. మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అరకల నర్సారెడ్డి. జిపి మాజీ వార్డ్ మెంబర్ బొట్టే హనుమాన్లు యాదవ్. జగ్గారి శేఖర్ రెడ్డి. అంబెపు సాయి రెడ్డి. పట్నాలగంగాధర్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు.